క్లుప్తంగా

ఉద్యమకారుల ఐక్యవేదిక కమిటీ ఎన్నిక



కమిటీని సన్మానిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొడ్డమోని చంద్రంయాదవ్, ఉపాధ్యక్షులుగా జినుకల యాదగిరి, పొనమోని శ్రీశైలం, రావుల యాదగిరి, ప్రధానకార్యదర్శిగా చిలువేరు బాల్‌నర్సింహ, సహాయ కార్యదర్శులుగా ముసునూరి యాదగిరి, పెద్దల శేఖర్, కోశాధికారిగా చింతకింది కిరణ్, గౌరవ సలహాదారులుగా దుర్గం నరేశ్, తంతరపల్లి వెంకటేశ్, అధికార ప్రతినిధులుగా చింతల రామకృష్ణ, చేరాల ప్రకాశ్, సభ్యులుగా సీత శ్రవన్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, గుండ్ల వెంకట్‌రెడ్డి, మెరుగు జెన్నయ్య, శ్రీహరి, ఎండీ జహంగీర్‌పాష, కొంక లక్ష్మీనారాయణ, కేమ విష్ణు, సత్యనారాయణ, బొడ్డు జనార్దన్, తండ శ్రీశైలం, దామోదర్ రెడ్డి, కుంటోళ్ల మహేశ్, ఏనుగు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, పగుడాల సత్యనారాయణ, కొంక సత్యనారాయణ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు.

పాస్టర్ల ఫెలోషిప్ మండల కమిటీ..

రాజాపేట : మండల కేంద్రంలో పాస్టర్ల ఫెలోషిప్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సీహెచ్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా యాకోబు, కార్యదర్శిగా జాన్‌పాల్, సహాయ కార్యదర్శిగా జాన్‌పాల్, కోశాధికారిగా స్వామిని ఎన్నుకున్నారు. సమావేశంలో తెలంగాణ క్రిస్టియన్ సేవా సమితి అధ్యక్షుడు సాక్షి పాత్ర మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాల్‌రెడ్డి , లాజర్, ప్రేమ్‌దాస్, స్టీఫెన్, బర్నబాస్, సురేష్, లుతీయా, రూటు, ప్రేమ పాల్గొన్నారు.


మొబైల్ సేల్స్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గం..

భువనగిరి : భువనగిరి మొబైల్ సేల్స్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడిగా బద్దం శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా చెన్నోజి వెంకట్ నారాయణ, ఉపాధ్యక్షులుగా ఎండీ ఆరీఫ్, అంకర్ల నర్సింహ, కోశాధికారిగా సాల్వేరు అచ్యుత్, కార్యదర్శులుగా హబీబ్ ఖాన్, రత్న బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బైరపాక సిరిల్‌బాబు, కన్వీనర్‌గా సామల వెంకటేష్, బెండ శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సభ్యులు కృష్ణకాంత్, ఇమ్రాన్ సుల్తాన్, మధు, సాయికిరణ్‌రెడ్డి, ఎండి ఇబాట్, నరేష్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

యాదగిరిగుట్ట రూరల్ : యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో విజేతలుగా నిలిచిన వంగపల్లి గ్రామ ఖోఖో క్రీడాకారులను ఆ గ్రామానికి చెందిన కేసరి యూత్ అధ్యక్షుడు, తెలుగు దేశం పార్టీ ఆలేరు ఇన్‌చార్జ్ బాలనర్సయ్య బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో నర్సింగరావు, నాగయ్య, విజయ్, సురేందర్, సాయిరాం, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు



అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించి న భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ధ్యానబోయిన మల్లేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు : మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బందారపు శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ, గట్టుసింగారం మీదుగా కంచనపల్లి, రేపాక, వెల్దేవి, జానకిపురం, మోత్కూరు మండలంలోని దాచారం, సదర్శాపురం గ్రామాలకు బస్సులను పునరుద్ధరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సురేష్, పల్లపు సమ్మయ్య, గణేష్, వీరస్వామి పాల్గొన్నారు.

ముమ్మరంగా.. మున్సిపల్ భవనం

- మున్సిపల్ భవన నిర్మాణానికి టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ.4 కోట్లు మంజూరు
- పూర్తయిన బేస్మెంట్ పనులు
- ఆరు నెలల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రణాళిక



నిర్మాణంలో ఉన్న మున్సిపల్ భవనం

మోత్కూరు : మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మోత్కూరు మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుంచి అప్పటి గ్రామ పంచాయతీ భవనంలోనే మున్సిపల్ కార్యాలయం కొనసాగుతుంది. ఈ భవనం ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు అవుతున్నాయని పాలకవర్గం సభ్యులు కొత్త భవనం నిర్మించాలని అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన అప్పటి ప్రభుత్వం తెలంగాణఅర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీయూఎఫ్ఐడీసీ) నుంచి మున్సిపల్ భవన నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయం కొనసాగుతున్న గడి బజార్‌లో నూతన మున్సిపల్ భవనం చేపట్టడానికి సరైన స్థలం లేకపోవడం..అక్కడికి వెళ్లడానికి వీధులు చిన్నవిగా ఉండడంతో ప్రభుత్వ విశ్రాంతి భవనం ఆవరణలోని ఖాళీ స్థలంలో నూతన భవన నిర్మాణం పనులు చేపట్టాలని నిర్ణయించి 26 గుంటల భూమిని ము న్సిపల్ భవన నిర్మాణం కోసం కేటాయించారు. కాగా గతేడాది సెప్టెంబర్‌లో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మున్సిపల్ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం బేస్మెంట్ పనులు పూర్తయ్యాయి.

ఆధునిక హంగులతో..

మున్సిపాలిటీ భవన నిర్మాణాన్ని ఆధునిక హంగులతో నిర్మించడానికి ప్రణాళికను సిద్ధం చేశారు. రెండతస్తులతో మున్సిపల్ భవనం (జిప్లస్‌టూ) నిర్మించనున్నారు. మొదటి అంతస్తులో చైర్మన్, కమిషనర్ చాంబర్‌లు, సిబ్బందికి సంబంధించి 4 సెక్షన్ గదులు ఉంటాయి. రెండవ అంతస్తులో సమావేశం హాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మిస్తారు. అతిథుల విశ్రాంతి కోసం పెంట్ హౌస్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న భవనంలో స్థలం సరిపోక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఆరు నెలల్లో మున్సిపల్ భవన నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు పేర్కొంటున్నారు. మున్సిపల్ భవన నిర్మాణం పూర్తయితే పరిపాలన సౌలభ్యం లభిస్తుందని పట్టణ వాసులు ఆశిస్తున్నారు.

సంతోషంగా ఉంది



అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో మున్సిపల్ భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయి. పాలకవర్గం తీర్మానం, జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రభుత్వ విశ్రాంతి భవనం ఆవరణలోని ఖాళీ స్థలంలో మున్సిపల్ భవనాన్ని నిర్మిస్తున్నాం. రూ.4కోట్ల వ్యయంతో మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించడం సంతోషంగా ఉంది.

– తీపిరెడ్డి సావిత్రి, మున్సిపల్ చైర్‌పర్సన్

సకాలంలో పనులు పూర్తి చేస్తాం



నూతన మున్సిపల్ భవన నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. చురుగ్గా నిర్మాణం పనులు నడుస్తున్నాయి. నాణ్యతతో భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నాం. త్వరలోనే మున్సిపల్ భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తాం.

– సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



మొక్కలు నాటుతున్న సర్పంచ్ అలివేలు

భూదాన్‌పోచంపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సర్పంచ్ దొడ్డి అలివేలు అన్నారు. మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని కమలానగర్‌లో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 సంయుక్త ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో హరిత హార కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల, దేవాలయ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు దుర్గం సాయివర్ధన్, వి. జ్యోతి, అధ్యాపకురాలు అనసూయ, యువకులు మొగిలిపాక మహేశ్, రెవెల్లి శివకుమార్, నక్క అరవింద్, అరుణ్, మధు, యాట శివ, చరణ్, అక్షయ్, కన్ని, నవకార్తీక్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు అవకాశం కల్పించాలి

ఆలేరురూరల్ : నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు పేరపు రాములు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలన్నారు. 60శాతం ఉన్న బీసీలు చట్ట సభల్లో 50శాతం, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నియోజకవర్గం కేంద్రమైన ఆలేరులో బీసీ భవనం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీరాములు, ఎగ్గిడి శ్రీశైలం, ఆంజనేయులు, రాజు, రమేష్, శంకరయ్య, ఎగ్గిడి రవి, రాంచందర్ పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

రాజాపేట : మండల కేంద్రంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బొడ్డుల నగేష్ బుధవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కోసం ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి పట్టణాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. వెంటనే సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.

ఖుదాబాక్ష్‌పల్లిలో బస్‌పాస్ మేళా

మర్రిగూడ: మండలంలోని ఖుదాబాక్ష్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్ మాట్లాడుతూ.. మండలంలోని దివ్యాంగులంతా ప్రభుత్వం అందించే ఉచిత బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విఠల్‌రెడ్డి, నర్సింగ్ యాదయ్యగౌడ్, పోతురాజు ఆంజనేయులు, కొట్టం శ్రీనివాస్‌యాదవ్, జంగయ్య, కొత్త శ్రీను, సున్నం యాదయ్య, రవి, బట్టు రవి, మధు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



ఆత్మకూరు(ఎం): అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఉప్పలయ్య యాదవ్

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల, మోదుబావిగూడెంలో బుధవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, బబ్బూరి మాధవిరమేష్ పాల్గొన్నారు.



బీబీనగర్ : అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీలో పాల్గొన్న నాయకులు

బీబీనగర్: మండల కేంద్రంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్, ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, నాయకులు నారగోని మహేష్‌గౌడ్, పంజాల పెంటయ్యగౌడ్, వెంకటేష్, ప్రవీణ్, సురేష్‌గౌడ్, నవీన్, పరంకుశం, శ్రీధర్, పృథ్వీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, ఎన్.రమేష్, కె.శేఖర్, చిందం ప్రకాష్, సాయి, సతీష్, శివ, సురేష్, శేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



గుండాల : అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి : అధ్యాపకులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



గుండాల : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని స్టాన్‌ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాల 2013–14 బ్యాచ్ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోతంశెట్టి మంజుల, అధ్యాపకులు మాటూరి నాగరాజు,కుంట సాయిరాం, ఏనుగు ధాన్ రెడ్డి, కర్తాల శ్రీనివాస్, ప్రిన్సిపల్ జహంగీర్, ఏఓ దూసెట్టి పాండు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986–87 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమిరెడ్డి, సంజీవరెడ్డి, నర్సయ్య, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



వలిగొండ : సర్పంచ్ నర్సింహను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

వలిగొండ : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మొగిలిపాక సర్పంచ్ నర్సింహ అన్నారు. బుధవారం మండలంలోని సుంకిశాల, మొగిలిపాక గ్రామాల్లో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొగిలిపాక సర్పంచ్ నర్సింహను వైద్య సిబ్బంది శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని శశికలారెడ్డి, బ్యాంక్ మేనేజర్ మౌనిక, వైద్యాధికారి స్వర్ణలత, ఏఓఅంజనీ దేవి, స్వర్ణ కుమారి, పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేఖ యాదయ్య, ఎస్‌బీఐ మేనేజర్ భాస్కర్, పీహెచ్‌సీ హెచ్ఈ గోపాల్, లింగస్వామి పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



భువనగిరి : పీఆర్‌టీయూ డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి : పీఆర్‌టీయూ న్యూ ఇయర్ డైరీని బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జాలిగ రామ్మోహన్‌రావు, సంఘం సమన్వయ కమిటీ చైర్మన్ మోటే సత్తయ్య, ప్రచార కమిటీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బొమ్మలరామారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణరెడ్డి, మోటకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి ఉమాశేఖర్, ఇస్తారి, నాగిరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు కాంగ్రెస్ కార్యాలయంలో కేవీఆర్– 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండీ సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు నిమ్మల శ్రీనివాస్, నాయకులు నర్సింహ, దామరోజు సోమలింగాచారి, జంగ సురేష్, బైగల్ల జహంగీర్, పాపడాల రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

బొమ్మలరామారం : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తూంకుంట గ్రామంలో బుధవారం నిర్వహించిన రజక వృత్తిదారుల సంఘం మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, భాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పాపులు,భూములు,నగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి మంత్రి కోమటిరెడ్డి చేయూత



శ్రీవిద్యకు ఆర్థికసాయం అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామన్నపేట : నిరుపేద విద్యార్థినికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన కర్నాటి శ్రీవిద్య చదువుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి స్పందించి ఆయన బుధవారం నల్లగొండ పట్టణంలో శ్రీవిద్యకు రూ.50వేలు అందించడమే కాకుండా ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆమె చదువు పూర్తయ్యే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కర్నాటి శ్రీవిద్య మాట్లాడుతూ.. మంత్రి వెంకట్‌రెడ్డి తమ కుటుంబానికి దేవుడితో సమానమని చెప్పింది. ఆర్థిక ఇబ్బందులతో ఎక్కడ తన చదువు ఆగిపోతుందోమోనని భయపడుతున్న సమయంలో మంత్రి మంచి మనసుతో సహాయం చేశారని కొనియాడింది. ఆయన వెంట ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పున్న రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



మోటకొండూర్ : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది వట్టిపెల్లి నర్సింహ అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామ సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి సమకూర్చిన రూ.10వేల ఆర్థికసాయాన్ని బుధవారం పంచాయతీ సిబ్బంది బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ముత్యాల నర్సమ్మ కుటుంబానికి స్థానిక జాంబవ మహాసేన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ 12,800ల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నోముల యాదగిరి, మల్లేష్, రాజశేఖర్, శ్రీరాములు, స్వామి, పర్వతాలు నర్సింహ, సుదర్శన్, విష్ణు, ముత్యాల భిక్షపతి, దానయ్య, శివ, ఉపేందర్, మహేష్, స్వామి, రాములు, ముత్తయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని దిలావర్‌పూర్, అమ్మనబోలు గ్రామాలకు చెందిన తాటికాయల బాలయ్య, క్యాసగళ్ల రాములు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఝిల్లంల సంజీవరెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం వారికి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి మారయ్య, శీల బాలకృష్ణ, చెక్క యాదగిరి, ఏకు సంతోష్‌రెడ్డి, నెహ్రూ, రమేష్, స్వామి, ఐలయ్య పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన కానుగంటి రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి బుధవారం దత్తాత్రేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ గుండేటి విజయ దత్తాత్రి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నానెం పద్మ కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ సుర్వంగ మాదవి ఐలయ్య, ప్రభాకర్‌రెడ్డి, జువ్వగాని బాలస్వామి, నర్సింహ, శ్రీనివాస్, ఏమల్ల జయపాల్, జంగయ్య, శ్రీనివాస్, వల్లందాస్ దామోదర్, సుర్వంగ కిష్టయ్య పాల్గొన్నారు.

సభకు రావాలని ఆహ్వానం

వలిగొండ : ఈ నెల 21న వలిగొండలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు నిర్వహించనున్న కృతజ్ఞత సభకు రావాలని కోరుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కృష్ణహర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పబ్బు ఉపేందర్ బోస్, మారగోని శ్రీనివాస్, బోడిగా సుదర్శన్, మల్లం వెంకటేశం, జోగు అంజయ్య, మల్లమ్మ, నీలమ్మ, రవి, స్వామీ, సత్తయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్ గ్రామంలోని వృద్ధులకు బుధవారం తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు కొడూరి కొమురయ్య, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్ నాయక్, సుంకరి శెట్టయ్య, యాట పెంటయ్య, మాజీ సర్పంచ్‌లు హరినాయక్, సీతానారాయణ, సుదర్శన్, నరేశ్, భూసాని వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామంలో సుభాష్‌చంద్రబోస్ యూత్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ సభ్యులకు , క్రీడాకారులకు ఆ గ్రామానికి చెందిన రైతు నోముల కిష్టయ్య బుధవారం టీ షర్టులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు కొమ్మగాని యాదగిరి బహుమతులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టీ షర్టులతో క్రీడాకారులు

సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 20న కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య అన్నారు. బుధవారం స్థానిక పాత వివేరా హోటల్లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవ్వల రామస్వామి, జూకంటి రవీందర్ , జిల్లా కార్యదర్శి బండి వెంకటేష్ , రామ్ నర్సయ్య, పాల్గొన్నారు.

బీఎల్ఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

మర్రిగూడ: ఓటు హక్కు నమోదు చేయడంలో బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్ఓ) బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మర్రిగూడ తహసీల్దార్ బక్కా శ్రీనివాసులు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఆర్ఐ బషీర్ అలీ, రమేష్, మధు, లింగస్వామి పాల్గొన్నారు.

నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి



రామన్నపేట : సీఐకి వినతిపత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి గ్రామ శివారులో గత ఏడాది ఆగస్టు నెలలో వానరాశి లింగయ్యను హత్యచేసిన నిందితులను గుర్తించి శిక్షించాలని ధర్మ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ డిమాండ్ చేశారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి రామన్నపేట సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం సీఐ మోతీరాంకు వినతి పత్రం అందజేశారు. హత్య జరిగి నాలుగు నెలలు గడిచినా కేసులో పురోగతి లేక పోవడం బాధకరమన్నారు. పదిరోజుల్లోగా నిందితులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల వెంకన్న, మండల కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు.

భువనగిరి క్రైం : గత ఏడాది ఆగస్టులో జరిగిన రామన్నపేట మండలం నిధానపల్లి గ్రామానికి చెందిన వానరాసి లింగయ్య హత్యను చేధించాలని ధర్మ సమాజ్ పార్టీ నల్లగొండ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో బుధవారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల వెంకన్న, గాలయ్య, గిరి, ఎల్లన్న, మండల కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు.

కూర లక్ష్మయ్యకు నివాళి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కూర లక్ష్మయ్య వర్ధంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ రవికుమార్, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కూర బసవేశ్వర్, కూర జగదీష్, కూర నాగేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.